జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 9 | డిసెంబర్ | 2025 ♦ పేజీలు : 6



# గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

♦ జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబరు 8, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల (మైక్రో అబ్జర్వర్ల) శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్

మిగతా 4 లో...

- అందరు మనవాళ్లే అంతా తోడేద్దాం...
- అంత మనదే అందరిని నేను చూసు కుంటా.....
- అనుమతి గోరంత...తవ్వకాలు
- సీతారామ కాల్వ అంతా...!!
- మట్టి మాణికుడు మనోడే లీగల్ నీ ఇల్లీగల్ గా చేద్దాం సలహా,సూచనల సూత్రధారి..! అధికారి అనే విధంగా ఉంది ఈ వ్యవహారం.
- సీతారామకే శరగోపం పెట్టిస్తున్న మట్టి మాణి కుడు...!
- మట్టిలో ఏం మిగులు బాటు ఉంటది అని అనుకుంటే సీతారామ కెనాల్ లో కాలు వేసి నట్లే..!
- రెండు మండలాల అధి కారులను చూసుకుం టున్న అంటున్న కాంట్రాక్టర్.




2 లో...

# మట్టి మాణికుడు...

● పాల్వంచ టౌన్, ప్రజాజ్యోతి

అనుమతి గోరంత... తవ్వకాలు కొండంత అన్న రీతిన మట్టి దందా జోరుగా సాగుతోంది. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం విమర్శలకు దారితీస్తోంది.. వివాదాస్పదంగా మారుతోంది. మట్టి దందాలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుతు న్నాయని విమర్శలు విన్పిస్తు న్నాయి. మట్టి తరలింపు వ్యవహారం అధికార విపక్షాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు తెరలేపింది. భూర్గంపాడు మండలం జింకల గూడెం,సీతారామ ప్రాజెక్టు నుండి మట్టి తరలింపు అడ్డుకున్న వారిపై దాడులకు దిగడం లాంటి చర్యలు విస్తుగొల్పుతున్నాయి. మట్టి దందాకు ముల్కలపల్లి, పూసుగుడేం సీతారామ ప్రాజెక్టు వద్ద కెనాల్ ప్రాంతాలను అడ్డాగా మారాయి.

♦ పాల్వంచ విజయ నర్సింగ్ హోమ్ లో శిశువు మృతి.
♦ వైద్య నిర్లక్ష్యంపై సంచలన ఆరోపణలు!.
♦ రికార్డులు మాయం...
♦ విజయ నర్సింగ్ హోమ్ పై ఘోర ఆరోపణలు.
♦ గిరిజన మహిళ శిశువు మృతి.
♦ ఆసుపత్రిపై ఆగ్రహంతో రగులుతున్న స్థానికులు.
♦ సీక్రెట్ వీడియోతో వైద్యుల కొత్త వివాదం.
♦ పాల్వంచలో నర్సింగ్ హోమ్ నిర్లక్ష్యం.
♦ అధికారుల విచారణలో సంచలన వివరాలు బయటకు.
♦ వైద్యురాలి అప్రత్యక్ష గైర్హాజరు.
♦ శిశువు మృతి కేసులో ఆసుపత్రిపై ప్రశ్నల వర్షం.
♦ వైద్య విధానాల్లో లోపాల వెల్లడి.
♦ విజయ నర్సింగ్ హోమ్ పై కఠిన చర్యలు డిమాండ్.

# బిడ్డ తిరిగిరాదు...!" బాధితురాలిపై ఒత్తిడి..?


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
29 Nov 2025 - Page 1

డాక్టర్ నిర్లక్ష్యం...పసికందు మృతి..!

- డాక్టర్ అక్కడ...వైద్యం ఇక్కడ...?
- పసికందు మృతితో ఆస్పటల్ లేదుట బంధువులు ఆవేదన....
- ♦ శ్రీ విజయ నర్సింగ్ హోమ్‌లో నిర్లక్ష్యం... పాల్వంచలో కలకలం

SRI VIJAYA NURSING HO

వైద్యురాలి నిర్లక్ష్యం తో పాటు సిబ్బంది అలసత్వం కారణంగా ఒక పసికందు మృతి చెందిన సంఘటన శుక్రవారం పాల్వంచ పట్టణంలోని ఒక ప్రైవేటు నర్సింగ్ హోమ్ లో వెలుగు చూసింది ఇందుకు సంబంధించిన వివరాలు పసికందు తల్లిదండ్రులు, బంధువులు తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి.
పాల్వంచ(టౌన్), నవంబర్ 27 (ప్రజా జ్యోతి): పాల్వంచ పట్టణంలోని శ్రీ విజయ నర్సింగ్ హోమ్‌లో

చోటుచేసుకున్న శిశు మరణం కలకలం రేపుతోంది. 24 ఏళ్ల గర్భిణీ కుంజా భవాని ప్రసవ వేదనలతో ఆసుపత్రిలో చేరినా.

మిగతా 2 లో...




**పాల్వంచ (టౌన్), డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి ):** పాల్వంచలోని విజయ నర్సింగ్ హోమ్ లో శిశువు మృతి చెందిన ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. నవంబర్ 26న జరిగిన ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి వైద్యురాలు మరియు సిబ్బంది తీవ్రమైన నిర్లక్ష్యం చూపారంటూ ఆరోపణలు చేస్తున్నారు. మృత శిశువు తల్లి గిరిజన మహిళ కావడంతో సంఘటనకు మరింత ప్రాధాన్యం లభించింది.

మిగతా 2 లో...

- అందరు మనవాళ్లే అంతా తోడేద్దాం...
- అంత మనదే అందరిని నేను చూసు కుంటా.....
- అనుమతి గోరంత...తవ్వకాలు
- సీతారామ కాల్వ అంతా...!!
- మట్టి మాణికుడు మనోడే లీగల్ నీ ఇల్లీగల్ గా చేద్దాం సలహా,సూచనల సూత్రధారి..! అధికారి అనే విధంగా ఉంది ఈ వ్యవహారం.
- సీతారామకే శరగోపం పెట్టిస్తున్న మట్టి మాణి కుడు...!
- మట్టిలో ఏం మిగులు బాటు ఉంటది అని అనుకుంటే సీతారామ కెనాల్ లో కాలు వేసి నట్లే..!
- రెండు మండలాల అధి కారులను చూసుకుం టున్న అంటున్న కాంట్రాక్టర్.



# మట్టి మాణికుడు...

● పాల్వంచ టౌన్, ప్రజాజ్యోతి

**అనుమతి గోరంత... తవ్వకాలు కొండంత అన్న రీతిన మట్టి దందా జోరుగా సాగుతోంది. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన వారు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం విమర్శలకు దారితీస్తోంది.. వివాదాస్పదంగా మారుతోంది. మట్టి దందాలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుతు న్నాయని విమర్శలు విన్పిస్తు న్నాయి. మట్టి తరలింపు వ్యవహారం అధి కార విపక్షాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు తెరలేపింది. భూర్గంపాడు మండలం జింకల గూడెం,సీతారామ ప్రాజెక్టు నుండి మట్టి తరలింపు అడ్డుకున్న వారిపై దాడులకు దిగడం లాంటి చర్యలు విస్తుగొల్పుతున్నాయి. మట్టి దందాకు ముల్కలపల్లి, పూసుగుడేం సీతారామ ప్రాజెక్టు వద్ద కెనాల్ ప్రాంతాలను అడ్డాగా మారాయి.**

### ♦ మట్టిని సైతం వదలని మట్టి మాణి కుడు......

సీతారామ కెనాల్ తవ్వకాల సమయంలో తీసిన మట్టిని సైతం సదరు మట్టి మాణికుడు వదలడం లేదు. ఐతే అధికారులు సైతం అతనికి వత్తాసు పలుకుతున్నట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఎన్ని క్యూబిక్ మీటర్ పర్మిషన్ తీసుకున్నారో అంత మట్టి కొలత ఉండాలి...లారీ ల వివరాలతో పాటు అధికారి సర్టిపై సంతకం పెట్టాలి ...లారీ లోడ్ తో పాటు ఎన్నో ట్రిప్ తీసుకెళ్తున్నారో రిసిప్ట్,అధికారి సంతకం ఉండాలనే నిబంధనలు పాటించకుండా మట్టిని తరలిస్తున్నట్లు పలు ఆరోపణలు కూడా లేకపోలేదు.

### ♦ భారీ వాహనాల రాకపోకలతో రహ దారులు ధ్వంసం:

సీతారామ ప్రాజెక్టు పేరుతో ఎవరికీ తెలియకుండా రహస్యంగా జరుగుతున్న మట్టి దండ కారణంగా భారీ వాహనాల రాకపోకతో రహదారులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదంతా అధికారులకు తెలిసిన గాని ఎవరు పట్టించుకోవడంలేదని ప్రాజెక్టు నుండి అనధికారికంగా మట్టి తరలిపోతున్న ఎవరైనా అడ్డుపడితే వారిపై దాడులకు దిగడంతో సదరు గణేష్ కి అడ్డు అదుపు లేదని చెప్పక తప్పదు రెండు మండలాల అధికారులను మేనేజ్ చేసుకుంటూ కావాల్సినంత ముడుపులు ఇచ్చుకుంటూ సీక్రెట్ గా మట్టిదల్లా కొనసాగిస్తున్నారు.దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

### ♦ పట్టణాభివృద్ధి పేరిట రూ.లక్షల్లో చేతులు మారుతున్న డబ్బు.

పేరుకు మాత్రం పట్టణాభివృద్ధి అక్కడ జరుగుతుంది మాత్రం అంతా వారి స్వలాభమే, ఎందుకంటే సదరు వ్యక్తి సీతారామ ప్రాజెక్టు చెందిన మట్టిని దర్శక అమ్ముకొని లక్షల రూపాయలు ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది.ఎవరైనా ప్రశ్నిస్తే పట్టణాభివృద్ధి కోసమే అంటూ చెప్పడం అసలు కథ మాత్రం తమ స్వలాభం కోసమే అని పలువురు ఆరోపిస్తున్నారు.ఎందుకు సంబంధించి శాఖల అధికారులకు లక్షల రూపాయల నోటు చెప్పినట్లు ఆరోపణలు వస్తున్నాయి.దీంతో అధికారులు సైతం నోరు మెదపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

---

# బిడ్డ తిరిగిరాదు...!" బాధితురాలిపై ఒత్తిడి..?

### ♦ విచారణ అధికారిని చూసి వైద్యురాలి వెళ్లిపోవడం అనుమానాస్పదం:

మీడియాలో వార్తలు వెలువడడంతో, పాల్వంచ డిప్యూటీ డీఎం & ఎచ్ ఓ డా. జయలక్ష్మి ఆసుపత్రికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అయితే,ఆమె రాగానే ప్రధాన వైద్యురాలు ఆసుపత్రిని విడిచి పెట్టడం అనుమానాలకు తావిచ్చింది. ఇదే సమయంలో, అత్యంత కీలకమైన పేషెంట్ కేస్ షీట్ ఆసుపత్రి రికార్డుల్లో కనిపించకపోవడం విచారణను మరింత క్లిష్టం చేసింది.అధికారులు కోరిన ఆధారాలు,రిజిస్టర్లు,రికార్డులు అందుబాటులో పెట్టడంలో యాజమాన్యం విచిత్రంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### ♦ బాధితురాలిపై ఒత్తిడి... రహస్య వీడియోతో సత్యాన్ని వక్రీకరించే ప్రయత్నమా?.

బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం,ఆసుపత్రి సిబ్బంది ఒక లాయర్ మాదిరిగా, "జరిగిపోయింది జరిగిపోయింది... బిడ్డ తిరిగిరాదు... గొడవలు చేయడం వల్ల లాభం లేదు" అంటూ బాధితురాలికి కౌన్సెలింగ్ చేసినట్లు ఆరోపించారు.ఈ సంభాషణను ఆసుపత్రి రహస్యంగా వీడియో రికార్డ్ చేసి,తమ నిరపరాధిత్వాన్ని చాటుకునేందుకు ఉపయోగిస్తున్నట్లు కుటుంబం ఆరోపిస్తోంది.

### ♦ వైద్య విధానాల్లో లోపాలు... రికార్డుల్లో తారుమార్లు....?

విచారణలో బయటపడుతున్న అనుమానాస్పద అంశాలు ఇలా ఉన్నాయి,ఆపరేషన్ కు ముందు అవసరమైన పాతోగ్రామ్ వంటి పరీక్షలు నిర్వహించకపోవడం. ఘటన సమయంలో డ్యూటీ డాక్టర్లు ఆసుపత్రిలో లేకపోవడం. పేషెంట్ రికార్డుల్లో మార్పుల జాడలు కనిపించడం. విచారణ అధికారుల ప్రశ్నలకు సిబ్బంది స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడం.ఈ సమస్త పరిణామాలు ఆసుపత్రి వైపు నుంచి నిర్ల క్ష్యం,రికార్డుల లోపాలు, తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు జరిగినట్లు స్థానికంగా తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తు న్నాయి.

### ♦ అధికారుల పూర్తి నివేదిక కోసం ఎదురు చూపు....

డీఎం & ఎచ్ ఓ ప్రాథమిక విచారణ పూర్తి చేసినప్పటికీ,తుది నివేదిక ఇంకా విడుదల కాలేదు. దీంతో స్థానిక ప్రజలు,గిరిజన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఆసుపత్రి వైద్యురాలి భర్త ప్రెస్ మీట్ నిర్వహించడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది.బాధిత కుటుంబం, గిరిజన నేతలు,పలు ప్రజా సంఘాలు ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

29 Nov 2025 - Page 2

## డాక్టర్ నిర్లక్ష్యం...పసికందు మృతి!

(మొదటి పేజీ తరువాయి...)



సమయానికి వైద్య సేవలు అందకపోవడంతో బిడ్డ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**గంటల తరబడి డాక్టర్ కోసం నిరీక్షణ... బిడ్డ మృతి.**

కుటుంబసభ్యుల వివరాల ప్రకారం భవానిని నవంబర్ 26 ఉదయం 4.30 గంటలకు అడ్మిట్ చేశారు. డెలివరీ డేట్ ఈ నెల 30 కాగా,ముందుగానే వేదనలు రావడంతో ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు ఆపరేషన్ థియేటర్‌కు సిద్ధం చేసినప్పటికీ,డాక్టర్ మాత్రం ఉదయం 9.30 గంటలకు మాత్రమే వచ్చారని బంధువులు వాపోయారు. ఈ ఆలస్యమే శిశువును బలి తీసుకున్నదని వారు ఆరోపిస్తున్నారు.

**ఫీజు కడితేనే డిశ్చార్జ్... ఆసుపత్రి యాజమాన్యంపై ఆగ్రహం.**

శిశు మృతితో శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చాల్సిన సమయంలో,ఆసుపత్రి యాజమాన్యం ఫీజు పూర్తిగా చెల్లిస్తేనే రోగిని డిశ్చార్జ్ చేస్తామంటూ పట్టుబట్టినట్లు కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనితో ఆసుపత్రి ఎదుట ఉద్రిక్తత నెలకొంది.ఇద్దరు ఆడపిల్లల తల్లికి మరోసారి విషాదం.భవాని–కార్తీక్ దంపతులకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలు ఉండగా,మూడో సంతానంగా మగబిడ్డ పుడతాడన్న ఆశతో ఎదురు చూస్తున్న కుటుంబానికి ఈ ఘటన తీవ్ర మనస్తాపం మిగిల్చింది.

**"24/7 సేవలు పేరుకే" – స్థానికుల ఆరోపణలు.**

స్థానికులు మరో కీలక ఆరోపణ చేస్తూ "24/7 సేవలు అని బోర్డులు పెట్టి, అసలు డాక్టర్లే లేని పరిస్థితి.ఒకే డాక్టర్ రెండు హాస్పిటళ్లలో పనిచేస్తున్నారనే ప్రచారం ఉంది. హాస్పిటల్ వ్యవహారాలను డాక్టర్ భర్తే చూస్తున్నాడని వినిపిస్తోంది"అని తెలిపారు.ఈ ఆరోపణలపై ఆసుపత్రి స్పందన ఇంకా వెలువడలేదు.

తక్షణ విచారణకు ప్రజల డిమాండ్.పేదల ప్రాణాలతో ఇలా ఆటలు ఆడే ఆసుపత్రులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,జిల్లా వైద్యశాఖదేనా నిర్లక్ష్యం అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బాధ్యులపై వెంటనే దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని బంధువులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# భద్రాచలంలో భారీ గంజాయి స్వాధీనం

- పోలీసుల స్ఫూర్తిదాయక ఆపరేషన్




**భద్రాచలం టౌన్, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి)** భద్రాచలం కూనవరం రోడ్‌పై వాహన తనిఖీల్లో పోలీసులు భారీ విజయాన్ని సాధించారు.ఆదివారం సాయంత్రం 7 గంటల సమయంలో ఎస్ ఐ సతీష్ సిబ్బందితో చెక్ చేస్తుండగా అనుమానాస్పదంగా వెనక్కి తిప్పి పారిపోయే ప్రయత్నం చేసిన అశోక్ లేలాండ్ వాహనాన్ని వెంబడించి పట్టుకుని, 110 పాకెట్లలో ఉన్న 222.966 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని అంచనా విలువ ₹1,11,48, 300/- అని తెలిపారు. పోలీసులు పేర్కొన్న వివరాల ప్రకారం, గంజాయి రవాణా, కొనుగోలు–అమ్మకాలకు సంబంధం ఉన్న వారిపై కూడా కేసులు నమోదు చేశారు. సంఘటనా స్థలంలో పంచనామా నిర్వహించి గంజాయి మొత్తం స్వాధీనం చేశారు. డ్రగ్ రవాణాను అరికట్టేందుకు భద్రాచలం పోలీసులు తీసుకున్న ఈ చర్య ప్రజల్లో అప్రమత్తతను పెంచుతూ, అక్రమ రవాణా నియంత్రణలో కీలక విజయంగా నిలిచింది. అరెస్టు అయినా వారిలో కూరపాటి బుచ్చయ్య @ మణి (39, మోతుగూడెం), కలుముల రమేష్ (26, మోతుగూడెం), షేక్ షఫివుద్దిన్ @ అబ్దుల్ జాఫర్ (55, హైదరాబాద్), మహమ్మద్ మోసిన్ (30, హైదరాబాద్)ని రిమాండ్ కి పంపించారు.

## తగ్గుట.. పెరుగుటకేనా! ... మద్యం ప్రియులకు బంపరాఫర్

- ఎమ్మార్పీ కంటే రూ. 10 తగ్గింపు అమ్మకాలు
- మందుబాబులను ఆకట్టుకునేందుకేనా ఈ ఆఫర్
- సిండికేట్ కుదరకపోవడంతో పోటీగా రూ. 10 తగ్గింపు
- సిండికేట్ అయితే దోచుకుంటారంటున్న మందుబాబులు

**ఇల్లెందు, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:** సాధారణంగా మద్యం బాటిల్ పై యంఆర్పీ రేట్లకు అమ్మడం లేకపోతే సిండికేట్ అయితే ముక్కుపిండి మరి బాటిల్ పై రూ. 25, బెల్ట్ షాపుల నిర్వాహకులు మరో రూ. 20 నుంచి రూ. 25 కలిపి వసూలు చేసిన విషయం విదితమే. కానీ ఇల్లందులో మాత్రం విచిత్రంగా కొన్ని మద్యం దుకాణాలలో బాటిల్ యంఆర్పీ పై రూ. 10 తగ్గించి అమ్ముతున్నారు.ఇల్లెందులో పలు వైన్స్ షాపులు మందు బాబులకు బంపరాఫర్ ఇస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు సిండికేట్ దందాలో ఒక్కో క్వార్టర్ కు రూ. 40 నుంచి రూ. 50 అధికంగా వసూలు చేసిన విషయం బహిరంగమే. కొత్త వైన్స్ లు ప్రారంభమైన వేళ గతంలో సిండికేట్ నిర్వహించిన వ్యక్తికి ప్రస్తుతం 8 షాపులలో 3 వైన్స్ షాపులు దక్కడం, మిగతా వారికి మిగిలిన 5 షాపులు రావడంతో సిండికేట్ పొత్తు వివాదంగా మారిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు వైన్స్ షాపులలో మందుబాబులను ఆకట్టుకునేందుకు ఎమ్మార్పీ ధర కంటే రూ. 10 తగ్గించి మద్యాన్ని విక్రయించడం గమనార్హం. అంతేకాకుండా సిండికేట్ వ్యవహారం కుదరకపోవడంతో వైన్ షాపులలో బ్రాండెడ్ మద్యం సైతం అందుబాటులో ఉంచడం జరుగుతుంది. గతంలో సిండికేట్ వల్ల బ్రాండెడ్ మద్యం మొత్తం బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయించి మందు బాబుల జేబులను గుల్ల చేయడం తెలిసిందే. ఇప్పుడు అందుబాటులో వైన్స్ లలో బ్రాండెడ్ మద్యం ఉండడం అందులోనూ ఎమ్మార్పీ ధర కంటే రూ. 10 తగ్గించి అమ్మకాలు జరగడంతో మందుబాబులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ మరల సిండికేట్ గా మారితే ప్రస్తుతం తగ్గించి ఇస్తున్న ధరలకు డబుల్ వసూలు చేస్తారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని 8 వైన్స్ దుకాణాల్లో మూడు దుకాణాల్లో ఎమ్మార్పీ ధర కంటే రూ. 10 తక్కువ ధరకు మద్యాన్ని విక్రయిస్తుండడం గమనార్హం. వైన్స్ యజమానుల మధ్య కొనసాగుతున్న సిండికేట్ పోటీతో మూడు వైన్స్ లలో ఈ యంఆర్పీ ధర కంటే తక్కువ ధరకు విక్రయిస్తుండడం జరుగుతుంది. దీన్నిబట్టి చూస్తే మద్యం వ్యాపారులకు సాధారణ ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తే భారీగా లాభాలు చేకూరుతున్నప్పటికీ సిండికేట్ పేరుతో మందు బాబుల జేబులకు అధిక ధరలతో చిల్లులు వేస్తున్నారని చెప్పకనే చెప్పొచ్చు. మందు బాబులు మాత్రం వైన్స్ సిండికేట్ కాకుండా చొరవ తీసుకోవాలని వేడుకుంటున్నారు.

### సిండికేట్ కై పోటాపోటీ....


ఇల్లెందులో మద్యం సిండికేట్ కై పోటాపోటీగా పావులు కలుపుతున్నట్లు సమాచారం. మొన్నటి వరకి సిండికేట్ వ్యాపారాన్ని నిర్వహించిన వ్యక్తి తిరిగి సిండికేట్ ను నిర్వహించాలని చూస్తుండగా అందుకు విరుద్ధంగా మరో వర్గం సిండికేట్ ను దక్కించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. పాత సిండికేట్ నిర్వాహకులు, నూతన సిండికేట్ కోసం ప్రయత్నాలు చేసే వారి మధ్య పోటా పోటీ వల్ల ప్రస్తుతానికి సిండికేట్ ఆలస్యం అవుతుందని స్పష్టమవుతుంది. ఇదిలా ఉంటే సిండికేట్ పొత్తు కుదరొద్దని మందుబాబులు కోరుకుంటున్నారు. సిండికేట్ ఓకే అయితే బ్రాండెడ్ మద్యం వైన్స్ షాపులలో అందుబాటులో ఉండదని, అధిక ధరలకు బెల్ట్ షాపులలో కొనుగోలు చేయాల్సి వస్తుందని మందుబాబులు వాపోతున్నారు. ఏది ఏమైనా సిండికేట్ కాకుండా ఇలానే వైన్స్ లలోనే అన్ని రకాల మద్యం బ్రాండ్ లు దొరికేలా చూడాలని, సిండికేట్ ను ప్రోత్సహించవద్దని మందుబాబులు కోరుతున్నారు.

## పి.యస్,యస్ నియోజక వర్గ అధ్యక్షులుగా అందు హరీష్ నియామకం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి)** ప్రజా సంక్షేమ సంఘం భద్రాచలం నియోజక వర్గ అధ్యక్షులు గా అందు హరీష్ ని నియమిస్తున్నట్లు ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ తెలిపారు. స్థానిక ఏ ఎం సి కాలనీ నందు ప్రజా సంక్షేమ సంఘం పి యస్ యస్ భద్రాచలం నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ భద్రాచలం నియోజక వర్గంలో ప్రజా సంక్షేమ సంఘం పేద ప్రజల హక్కుల సాధన కోసం ఏర్పడ్డదని, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కలన్నదే ప్రధాన లక్షం అని అన్నారు.యువత స్వార్వం లేని రాజకీయాల్లో ఉండాలని కోరుకుంటున్నా అని అన్నారు. అందులో భాగంగా పి యస్ యస్ నియోజక వర్గం అధ్యక్షుడిగా అందు హరీష్ ని నియమించటం జరిగిందని అన్నారు. నూతనం గా ఎన్నికకాబడిన నియోజక వర్గం అధ్యక్షులు అందు హరీష్ మాట్లాడుతూ ప్రతి గ్రామం లో సంఘ నిర్మాణం కోసం కృషి చేస్తా అని,సంఘానికి చెడ్డ పేరు రాకుండా చూసుకుంటానని,ప్రజల హక్కుల సాధన కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని అన్నారు.నాకు బాధ్యతలు ఇచ్చిన ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్, జిల్లా కమిటీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్టర్ హత్య





**చర్ల, డిసెంబర్ 08: (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక కాంట్రాక్టర్‌ను మావోయిస్టులు కిడ్నాప్ చేసి చంపారు. నక్సలైట్లు మొదట కాంట్రాక్టర్ గుమస్తాను కిడ్నాప్ చేశారని వార్తలు వచ్చాయి . గుమస్తాను రక్షించడానికి కాంట్రాక్టర్ వచ్చినప్పుడు, అతను హత్యకు గురయ్యాడు. ఈ మొత్తం సంఘటన పమేడ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.నివేదికల ప్రకారం, మరణించిన కాంట్రాక్టర్‌ను ఉత్తరప్రదేశ్ నివాసి ఇంతియాజ్ అలీగా గుర్తించారు. అతను కొంతకాలంగా నారాయణ్‌పూర్ జిల్లాలోని ధౌరాయ్ ప్రాంతంలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. నక్సలైట్లు వ్యతిరేకిస్తున్న ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన (పీ ఏం జి ఎస్ వై ) కింద ఈ ప్రాంతంలో రాస్‌పల్లి పీంచంద మధ్య 18 కిలోమీటర్ల రహదారి నిర్మాణం జరుగుతోంది.నక్సలైట్ల నుండి వ్యతిరేకత ఉన్నప్పటికీ, కాంట్రాక్టర్ ఇంతియాజ్ అలీ పనిని ఆపలేదు. తరువాత నక్సలైట్లు మొదట జె సి బి యంత్రం యొక్క గుమస్తాను కిడ్నాప్ చేశారు. కాంట్రాక్టర్ ఇంతియాజ్ అలీ అతన్ని రక్షించడానికి నక్సలైట్ల వద్దకు వెళ్ళాడు. ఆ తరువాత నక్సలైట్లు అతని గొంతు కోసి మార్గమధ్యలో హత్య చేసి హత్యకు గల కారణాలపై కరపత్రాన్ని సంఘటన స్థలంలో మావోయిస్టులు విడిచిపెట్టి వెళ్లారు. నక్సలైట్లు ఆ గుమాస్తాను విడుదల చేశారని అతను మొత్తం సంఘటనను పోలీసులకు కుటుంబ సభ్యులకు వివరించాడని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. గుమాస్తా వాంగ్మూలం ఆధారంగా, పోలీసులు ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహిస్తున్నారు అని అధికారులు అన్నారు .

## డిసిసి అధ్యక్షురాలిని కలిసిన అక్కిరాజు



**ఇల్లందు, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:** డిసిసి అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవీ ప్రసన్నను సోమవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అక్కిరాజు గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించినట్లు అక్కిరాజు గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతలపూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



**ఇల్లందు, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:** ఇల్లందు సింగరేణి పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం ఉపాధ్యాయులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ఏరియా డీజీయం (పర్సనల్) అజ్మీరా తుకార మాట్లాడుతూ తల్లిదండ్రులకు విద్యార్థి భవిష్యత్తు కోసం రాబోయే ఎస్ఎస్సి పరీక్షల ఫలితాలు వరకు శ్రద్ధ వహించి ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు. భవిష్యత్తులో మంచి జీవితం కోసం పునాదిగా 10వ తరగతి ఫలితం ఉపయోగపడుతుందని, సింగరేణి పాఠశాలలో 10వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు చేస్తూ ప్రతి విద్యార్థిని అడాప్షన్ చేసుకొని ప్రత్యేక తరగతుల్లో వెనకబడిన వారికి ప్రత్యేకంగా బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, 10వ తరగతి ఉపాధ్యాయులు బి రవీందర్, టి. జోష్ణ, టి. ఉష, స్టాఫ్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం చేసిన కేసులో జైలు శిక్ష

**ఇల్లందు, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:** 2016వ సంవత్సరంలో సిలువేరు సదానందం, సిలువేరు రమేష్ అలియాజ్ మచ్చ వెంకన్న అను ఇరువురు సింగరేణి కాలరీస్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నమ్మించి అమాయకుల వద్ద నుండి డబ్బులు వసూలు చేశారు. వారికి ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో అ డిగిన వారిని చంపుతామని బెదిరించిన కేసులో వాదోపవాదములు విన్న ఇల్లందు ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి నేరం రుజువైనందున సోమవారం ఇరువురికి మూడు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, రూ. పదివేల జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో ప్రాసిక్యూషన్ తరపున నర్సింగ్ అనిల్ కుమార్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించగా పీసీ పోషాలు, హోంగార్డులు అనంతరాములు, అశోక్ లు సహకరించారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి సిపిఐ సంపూర్ణ మద్దతు:రమేష్



**గుండాల. ప్రజా జ్యోతి 8.** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుండాల పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ బికోజి కి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి వాడబోయిన రమేష్ తెలిపారు సోమవారం ప్రకటన విడుదల చేశారు బికోజి గెలుపు కోసం తమ పార్టీ కృషి చేస్తుందని సిపిఐ పార్టీ శ్రేణులు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి బికోజి గెలుపు కోసం కృషి చేయాలన్నారు మేజర్ పంచాయతీ మండల కేంద్ర కావడంతో అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని సిపిఐ పార్టీ ఆ మండల కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు ఖదీర్ దారా అశోక్ బచ్చల రామయ్య అబ్దుల్ నవి కాసిం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం

(మొదటి పేజీ తరువాయి...)

అధికారి శ్రీరామ్ పాల్గొని మాట్లాడారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా,నిష్పాక్షికంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు, మూడువిడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పోలింగ్ కు ఒక రోజు ముందుగానే మైక్రో అబ్జర్వర్లు తమ తమ పోలింగ్ స్టేషన్లకు చేరుకుని ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభానికి ముందు, పోలింగ్ సమయంలో, పోలింగ్ ముగిసిన తరువాత ప్రతి దశలోనూ సూక్ష్మంగా పరిశీలించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు.పోలింగ్ కేంద్రంలో జరిగే ప్రతి అంశాన్ని నిశితంగా గమనించి, ఎన్నికల నియమావళి ఖచ్చితంగా అమలవుతున్నదేనా అనే విషయాన్ని అంచనా వేసి తగిన నివేదికను సాధారణ పరిశీలకులకు సమర్పించాలని శ్రీరామ్ ఆదేశించారు. ఎలాంటి అనుచిత చర్యలు, నిబంధనల ఉల్లంఘనలు గమనించిన వెంటనే సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో స్వేచ్ఛా, నిష్పాక్షిక, పారదర్శక ఎన్నికల నిర్వహణకు సూక్ష్మ పరిశీలకుల సేవలు ముఖ్యమైనవని అన్నారు, ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సాయి కృష్ణ, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

♦ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి** జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈ నెల 9వ తేదీన తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, అనధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## 69 ఎస్ జియఫ్ స్టేట్ మీట్ (క్రికెట్ పోటీలు) పాల్గొన్న 10 క్రికెట్ టీములు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎస్జీఎఫ్ 69 వ క్రికెట్ పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఉమ్మడి పది జిల్లాల టీంలు ఇందులో పాల్గొనడం జరిగింది విన్నర్స్ గా రంగారెడ్డి, రన్నర్స్ గా ఖమ్మం జిల్లా టీంలు కప్ ను గెలుపొందారు. రాజస్థాన్ లో జరగనున్నటువంటి అందరూ 14 ఎస్జీఫ్ క్రికెట్ నేషనల్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టులో భద్రాచలం చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ నుండి ముగ్గురు క్రీడాకారులు జట్టు కు ఎంపిక రావడం జరిగింది అందులో నక్క రిత్విక్,రిషికేష్, పంజా విశ్రుత్ కృష్ణ లు ఎంపిక అయ్యారు . వీరి ఎంపిక పట్ల చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పల తేజ హర్షం వ్యక్తం చేశారు దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ మా క్రికెట్ అకాడమీ నుండి ముగ్గురు ప్లేయర్స్ రాజస్థాన్లో జరగనున్నటువంటి ఎస్జీఫ్ క్రికెట్ అండర్ 14 నేషనల్ కు సెలెక్ట్ కావడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు గెలుపొందిన జట్లకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆయన చేతుల మీదుగా బహుమానాల అందజేయడం జరిగింది.

## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్

● సమీక్ష నిర్వహించిన జిఎం(పర్సనల్) కవితా నాయుడు



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 8 ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు కొత్తగూడెం రీజియన్ లోని కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ల అధికారులతో ఈ రోజు తేదీ: 08.12.2025, సోమవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) కవితా నాయుడు కొత్తగూడెం రీజియన్ లోని కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ఏరియాల వారిగా 2024 సంవత్సరానికి గాను గుర్తించబడిన దీర్ఘకాలిక గైర్హాజరైన ఉద్యోగులపై తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి, గైర్హాజరు కాకుండా ఇతర కారణాల ద్వారా గుర్తించబడిన కేసులలో తీసుకున్న క్రమశిక్షణా చర్యల గురించి, కాంట్రాక్టర్లు, కాంట్రాక్టు కార్మికులను ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు నమోదు చేసే ప్రక్రియ, కాంట్రాక్టు కార్మికులు కార్పొరేట్ బ్యాంక్ సాలరీ ప్యాకేజీ అకౌంట్స్ కు మారుట, 2025 సంవత్సరానికి గాను ఇవ్వవలసిన పదోన్నతుల స్థితి/ఏరియాలో ఉన్న ఇతర ఖాళీల భర్తీకి సంబంధించి, ఈపిఆర్ నందు ఉద్యోగి జీవిత భాగస్వామి / కుటుంబ సభ్యుల యొక్క పూర్తి వివరాలను నమోదు చేయటం మొదలైన అంశాలపై ఏరియాల వారీగా సంబంధిత ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) కవితా నాయుడుతో పాటు, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం (పర్సనల్) లు ఎస్.వేంకటేశ్వర రావు, బి.రాజగోపాల్, ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు జి.వి.మోహన్ రావు, ఎస్.రమేష్, ఏ.తుకారాం, శ్యామ్ ప్రసాద్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## 12 మంది మావోయిస్టుల లొంగుబాటు

♦ లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు రామ్ ధేర్ మజ్జి

♦ లొంగిపోయిన మావోయిస్టులపై కోటి రూపాయల రివార్డ్





**చర్ల, డిసెంబర్ 9:(ప్రజా జ్యోతి):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ లోని ఖైరాగఢ్ జిల్లాలో సిపిఐ (మావోయిస్ట్) అగ్ర నాయకుడు కేంద్ర కమిటీ సభ్యుడు రామ్ ధేర్ మజ్జి తన 11 మంది సహచరులతో కలిసి పోలీస్ ల ముందు లొంగిపోయారు. ఈ లొంగుబాటు సోమవారం ఉదయం బకర్ కట్టా పోలీస్ స్టేషన్ లోని కుంహి గ్రామంలో జరిగింది . మావోయిస్టు లు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసులకు లొంగిపోయారు. పోలీస్ అధికారులు ఈ చర్యను నక్సలైట్ నిర్మాణానికి నిర్ణయాత్మక దెబ్బగా భావిస్తున్నారు . ఎంఎంసి – మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , ఛత్తీస్ గఢ్ – స్పెషల్ జోనల్ కమిటీలో చురుకైన భాగంగా ఉంది, ఇది మూడు రాష్ట్రాలలోని ఆరు జిల్లాల్లో బలమైన ఉనికిని కలిగి ఉంది.లొంగిపోయిన మావోయిస్టులలో రామ్ ధేర్ మజ్జీ ఏ కె –47తో లొంగిపోవడం నక్సలైట్ సంస్థలో అతిపెద్ద మలుపుగా భావిస్తున్నారు . అతనితో పాటు, డి వి సి ఏం –ర్యాంక్ చందు ఉసేండి, లలిత, జానకి , ప్రేమ్ కూడా లొంగిపోయారు, వీరిలో ఇద్దరు ఏ కె –47లు ఐ యెన్ ఎస్ ఏ ఎస్ ఆయుధాలతో ఉన్నారు. ఏ సి ఏం –స్థాయి నక్సలైట్లు రాంసింగ్ దాదా సుకేష్ పొట్టం కూడా లొంగిపోగా, ప్రాంతీయ మహిళా మిలిషియా (పీఏం )కి చెందిన లక్ష్మి ,షీలా, యోగిత, కవిత సాగర్ పోలీసుల ముందు లొంగిపోయారు. ఆ బృందం నుండి ఏ కె –47లు, ఐ యెన్ ఎస్ ఏ ఎస్ లు, ఎస్ ఎల్ ఆర్ లు, 303లు 30 కార్బైన్ లు వంటి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ లొంగుబాటు ఏం ఏం సి స్పెషల్ జోన్ ను దెబ్బగా భావిస్తున్నారు . అంతకు ముందు ఏం ఏం సి జోన్ ప్రతినిధి అనంత్ గోండియాలో లొంగిపోగా, గత రోజు, సురేంద్ర మరో తొమ్మిది మంది మావోయిస్టులు బాలా ఘాట్ లో లొంగిపోయారు. ఈ లొంగుబాటులరో నక్సలైట్ సంస్థ యొక్క స్థావరం వేగంగా బలహీనపడుతుందని భద్రతా దళాల వ్యూహం ప్రభావవంతంగా ఉందని రుజువు అవుతుందని అధికారులు అంటున్నారు . 12 మంది మావోయిస్టులు ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నారు వారి విచారణ ప్రారంభమైంది. మొత్తం ఆపరేషన్ నక్సలైట్ నెట్ వర్క్ గురించి వివరణాత్మక సమాచారాన్ని అందించడానికి పోలీసులు త్వరలో విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు అని అధికారులు తెలియచేసారు .

## భద్రాద్రిలో శ్రీరామ దీక్షల విరమణ

♦ రామయ్యకు తిరుమంజనం సేవ

♦ స్వామి వారిని దర్శించుకున్న దేవనాధ జీయర్ స్వామి





**భద్రాచలం టౌన్ డిసెంబర్ 8(ప్రజాజ్యోతి)** భద్రాచలంలో సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శ్రీరామదీక్షల విరమణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా దీక్షితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇరుముడి స్వీకరించి భద్రగిరి ప్రదక్షణకు బయలుదేరారు. ఈ సమయంలో శ్రీరామ పాదుకులను మోస్తూ ఆలయ వైదిక పరిపాలన సిబ్బంది ఆధ్వర్యంలో గిరి ప్రదిక్షణ సాగింది. అనంతరం భద్రుని కోవెలలో ఇరుముడిని దీక్షితులు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పునర్వసు నక్షత్రం సందర్భంగా స్వామి వారికి తిరుమంజనం సేవ , అభిషేకం నిర్వహించారు.అదేవిధంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దేవదాన జీయర్ స్వామి దర్శించుకున్నారు. ఈ సమయంలో ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన దేవస్థానం ఈవో కె.దామోదర్ రావు దంపతులతో కలిసి పాల్గొన్నారు. అలాగే వారికి వేద ఆశీర్వచనం అందజేశారు.

# సారపాక ప్రజల చూపు యువ 'కిశోరం' వైపు

- ఒక్క ఛాన్స్ ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపుతా
- యువనేతకు మెండుగా అధికార పార్టీ ఆశీస్సులు
- టిడీపీ, సీపీఐ, సీపీఎం, ఐటీసీ యూనియన్ల సహకారంతో సర్పంచ్ గా ఎన్నికల బరిలోకి





**బూర్గంపహాడ్, డిసెంబర్ 8, (ప్రజాజ్యోతి):** పారిశ్రామికవాడ సారపాకలో పంచాయతీ ఎన్నికల పోరు హోరెత్తుతుంది. ఎందరో నాయకులు వచ్చారు... పోయారు... అభివృద్ధి జాడ మాత్రం ఎక్కడా కానరాలేదు. ఏడేళ్ల కాలంలో పంచాయతీగా ఉన్న సారపాకలో ఎక్కడ చూసినా సమస్యలే. ఈ సమస్యల పరిష్కారం కోసం అధికార పార్టీ అండదండలతో పంచాయతీని అభివృద్ధి చేసేందుకు ఓ యువ కిశోరం" ఎన్నికల బరిలో సై అంటూ ముందుకుసాగారు. టీడీపీ, సీపీఐ, సీపీఎం, ఐటీసీ యూనియన్ల సహకారంతో సారపాకలో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుగులోత్ కిశోర్ శివరాంనాయక్ "ప్రజాజ్యోతి'తో మాట్లాడారు.

**ప్రజాజ్యోతి : – సర్పంచ్ అభ్యర్థిగా తొలిసారి పోటీచేస్తున్నారు... మీ ఎజెండా ఏమిటి...?**

**కిశోర్ నాయక్:** ప్రజలకు సేవ చేయాలనే మక్కువ ఉండటంతో రాజకీయాల్లోకి రావాలని అనుకున్నా. ఆ కోరిక సారపాక సర్పంచ్ అభ్యర్థి రూపంలో తీరింది. ఎజెండా విషయానికి వస్తే గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ పాలన అధికారుల చేతుల్లో నలిగిపోయింది. అభివృద్ధి విషయంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రభుత్వం ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పాటు అధికార పార్టీ నుంచి నాకు ఈ అవకాశం దక్కింది. దీంతో పంచాయతీని అభివృద్ధి చేసే అవకాశం కోసం రాజకీయాల్లోకి వచ్చాను. ప్రజాసమస్యల పరిష్కారం, పంచాయతీ అభివృద్దె ప్రధాన ఆజండా.

**ప్రజాజ్యోతి:సర్పంచ్ గెలిస్తే చేసే అభివృద్ధి ఏమిటి?**

**కిశోర్ నాయక్:** సర్పంచ్ గా గెలిస్తే పారిశ్రామిక వాడ కావడంతో ఈ ప్రాంతంలో చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఐటీసీ పీఎస్పీడీలో పనిచేస్తున్న కార్మికులు, పంచాయతీ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా అసుపత్రి నిర్మాణం జరగాలని ప్రజల చిరకాల వాంఛను నిరవేరుస్తా. ఆ తర్వాత ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్యాన్సర్ రహిత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తా, పంచాయతీకి వచ్చే నిధులను ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఖర్చుచేస్తా, ఐటీసీ నుంచి వచ్చే సీఎస్ఆర్ నిధులతో వాడవాడలను అభివృద్ధి చేసి చూపిస్తా, ఐటీసీలో బయటి నుంచి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారు. స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు ఇప్పించేలా ఐటీసీ యాజమాన్యంతో పోరాటం చేస్తా.

**ప్రజాజ్యోతి: యువత, మహిళలకు ప్రోత్సాహం కల్పిస్తారా..?**

**కిశోర్ నాయక్:** పంచాయతీలో ఉన్న యువత, మహిళలకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించేందుకు ఐటీసీ పీఎస్పీడీతో మాట్లాడి స్వచ్ఛంద సంస్థల సహకారంతో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేస్తా. వితంతువులు ఉంటే వారే స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వారికి తోడ్పాటు, సర్పంచ్ గా సహకారం అందిస్తా. యువత అవకాశాలు లేక దూరప్రాంతాలకు వెళుతున్నారని, అలా కాకుండా స్థానికంగా ఉండి 100శాతం ఉపాధి మార్గాలు ఐటీసీయే కల్పించేలా కృషిచేస్తా.

**ప్రజాజ్యోతి:యువత కోసం కొత్తగా ఏం ఆలోచించారు...?**

**కిశోర్ నాయక్:** యువతకు ఉపాధే కాకుండా క్రీడల్లో రాణించేలా ఆటస్థలం ఏర్పాటుకు శ్రీకారం చుడతా, సారపాక మేజర్ పంచాయతీగా ఉన్నప్పటికీ ఇక్కడ ఇప్పటివరకు ఆటస్థలం లేదు. దీంతో యువత, చిన్నారులు క్రీడలపై మక్కువ ఉన్నా తర్ఫీదు నిమిత్తం క్రీ డా ప్రాంగణం, పరికరాలు లేకపోవడంతో ఆ ఆలోచనను పక్కన పెట్టి కొం దరు యువకులు చెడుమార్గాలవై పు ప యనిస్తున్నారు. వారిని మంచి మార్గంలోకి తెచ్చేందుకు ఆటస్థలం ఏ ర్పాటు, క్రీడా పరికరాలు, పండుగల సమయం లో మహిళలకు సైతం క్రీడలు నిర్వహించేదుకు ఆటస్థలం వేదిక అవుతుం ది...ఆ దిశగా కొత్తగా ఆలోచించా.

**ప్రజాజ్యోతి: – పంచాయతీ అభివృద్ధిపై చివరగా చెప్పదలుచుకున్న అంశం ఏమిటి?**

**కిశోర్ నాయక్:** ఇప్పటివరకు జరగని అభివృద్ధిని చేసి చూపిస్తా... నాకొక అవకాశం ఇవ్వండి... 11వ తేదీన జరగబోయే పంచాయతీ ఎన్నికల పోలింగ్ లో సర్పంచ్ అభ్యర్థిగా కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి ఆశీర్వదించండి.

## హస్తంతోనే మండల అభివృద్ధి సాధ్యం

- చర్ల సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం
- సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలిఅని అభ్యర్థన
- ఎన్నికల గుర్తు "లేడీ పర్స్" 👜





**చర్ల, డిసెంబర్ 08: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల పోరులో భాగంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల జోరును పెంచుతూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ,సిపిఐ పార్టీలు బలపరిచిన పూజారి సామ్రాజ్యం తన ఎన్నికల ప్రచార హోరును ఇంటింటికి సాగిస్తూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా చర్ల మేజర్ సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యం మాట్లాడుతూ చర్ల మండలం అభివృద్ధి హస్తం తోనే సాధ్యం అని హస్తం పేద ప్రజలందరి నేస్తం అని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం చేత మండలంలో కూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించినట్లయితే మండల అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు . మండల అభివృద్ధికి తన వంతుగా తాను కృషి చేస్తానని గతంలో పనిచేసిన మాజీ సర్పంచ్ కూడా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నందున ప్రభుత్వం నుంచి మండల అభివృద్ధికి కావలసిన నిధుల సదుపాయాలన్నీ చర్చించి మండల అభివృద్ధికి దోహదపడతానని ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం పేదవానికి అందే విధంగా చూస్తానని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందే దిశగా ప్రయత్నాలు సాగిస్తానని అన్నారు .చర్ల మండలంలో అభివృద్ధికి బాటలు వేస్తానని నిరంతరం అందుబాటులో ఉండి ప్రభుత్వ ఫలాలు పేదలకు అందేలా చూస్తానని చర్ల మేజర్ పంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాకు ఎన్నికలలో వచ్చిన గుర్తు లేడీ పర్స్ అని అందరూ మీ అమూల్యమైన ఓటు హక్కుని లేడి పర్సు మీద వేసి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించి చర్ల మండల అభివృద్ధికి నన్ను భాగస్వామిని చేయాలని కోరడం జరిగింది.

## పెరిగిన చలి తీవ్రత

**చర్ల, డిసెంబర్ 08(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో వాతావరణ మార్పులుతో శీతాకాలంలో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. డిసెంబర్ 16 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉన్నది అని వాతావరణ శాఖ తెలియజేసిన సందర్భంలో చర్ల మండలంలో చలి తీవ్రత రోజు రోజుకి పెరుగుతున్నది.దానిలో భాగంగా సోమవారం చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగి వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గటంతో మండల వాసులు పెరిగిన చలితో బయటికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు కూడా కనిపించని విధంగా పొగ మంచుతో కప్పేసి వాహనదారులకు మండల వాసులకు చలి పంజా విసురుతున్నది. చలి తీవ్రత పెరగటంతో ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో వృద్ధులు చిన్నపిల్లలు జాగ్రత్త వహించాలని వాతావరణ మార్పు సందర్భంగా జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఎల్లప్పుడూ కాచి చల్లార్చిన త్రాగునీటినే తీసుకోవాలని అనారోగ్యం ఉన్నవారు ఎక్కువగా చలికి బయటకి తిరగవద్దని వైద్యులు సూచిస్తున్నారు.

## ఎన్నికల వ్యయంలో పూర్తి స్థాయి పారదర్శకతపై జిల్లా నోడల్ అధికారుల ఆదేశాలు



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 09(ప్రజా జ్యోతి ):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో వ్యయపరమైన పారదర్శకతను కచ్చితంగా పాటించాలని,ఎటువంటి వ్యత్యాసం చోటుచేసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల వ్యయాల నోడల్ అధికారి ఏ. శ్రీనివాస్ తెలిపారు.సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీచేస్తున్న అభ్యర్థుల కోసం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) కచ్చితంగా అనుసరించాలని,అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయికి సరైన లెక్కలు నమోదు చేయాలని సూచించారు.అంతకుముందు గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ –2 అధికారులకు ఎన్నికల వ్యయం,ఎన్నికల ప్రవర్తన నియమావళిపై శిక్షణ ఇచ్చారు.పోటీ చేస్తున్న అభ్యర్థులు చూపిస్తున్న ఎన్నికల ఖర్చులను నిశితంగా పరిశీలించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (జడ్పీ సీఈఓ) నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు.నియమావళిని ఉల్లంఘించిన అభ్యర్థులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారి కే.శ్రీదేవి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, తహసిల్దార్ ధార ప్రసాద్,ఎస్సై సురేష్,మాస్టర్ శిక్షకులు రమేష్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి

- ఇంటింటి ప్రచారంలో సోయం కృష్ణ వేణి
- సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని అభ్యర్థన
- ఎన్నికల గుర్తు "ఉంగరం" 💍





**చర్ల, డిసెంబర్ 08: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , బిఆర్ఎస్ ,సి పీ ఏం పార్టీ లు బలపరిచిన చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సోయం కృష్ణవేణి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు . అన్ని పార్టీకు దీటుగా ప్రచారాన్ని కొనసాగిస్తూ తమదైన శైలిలో ఓటర్లను ఆకర్షిస్తూ మండల అభివృద్ధిపై చర్ల మండల వాసులకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ తన ప్రచారాన్ని కొనసాగిస్తూ ఉన్నారు.ఈ సందర్భంగా చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సోయం కృష్ణ వేణి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటానని ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతానని మండల అభివృద్ధిపై దృష్టి పెడతానని మండల సమస్యల సత్వర పరిష్కారానికై తన వంతు తాను పనిచేస్తానని ప్రభుత్వం నుంచి లబ్ధిదారులకు అందవలసిన పథకాలను పేదలందరికీ అందే విధంగా చూస్తానని అస్తవ్యస్తంగా మారిన గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటానని గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని చర్ల మండలాన్ని అభివృద్ధి చేసి చూపుతానని ఎల్లప్పుడూ చర్ల మండల వాసులకు అందుబాటులో ఉంటానని గత రాజకీయ అనుభవాలు అన్నింటినీ క్రోడీకరించి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానని ఒక్క అవకాశం ఇవ్వండి మండల అభివృద్ధి చూడండి అంటూ మండల వాసులకు తాను చేయబోయే పనుల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచార జోరును సాగిస్తూ ఉన్నారు . చర్ల మండల ప్రజలందరూ పంచాయతీ ఎన్నికలలో నాకు కేటాయించిన ఉంగరం గుర్తుపై మీ అందరి అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో కోరుతూ ముందుకు సాగుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

- -ఎన్నికల కోడ్ను ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు
- -పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్



**బూర్గంపహాడ్, డిసెంబర్ 08 (ప్రజా జ్యోతి):** పంచాయితీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చాలని పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమా ర్ అన్నారు. బూర్గంపహాడ్ పంచా యతీ కార్యాలయంలో అన్ని పార్టీల సర్పంచ్, వార్డు అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి జిల్లా సహా య ఎన్నికల అధికారి ఎంపీడీవో జమ లారెడ్డి, తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్, సీఐ సతీష్ తో పాటు ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ మండ లంలో శాంతిభద్రతల పరిరక్షణకు అభ్యర్థులతో పాటు ప్రజలందరూ సహ కరించాలన్నారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి వ్యవహరించిన వారు ఎవ రైనా సరే ఉపేక్షించేదిలేదని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిం చారు. ఎన్నికల్లో కేసులే కదా అని అను కుంటే పొరపాటు పడతారని వారు జీవితాంతం బాధ పడాల్సి వస్తుంద న్నారు. ఎన్నికల నేపథ్యంలో మండలం లో 144 సెక్షన్ అమలులో ఉంటుం దని, ఆ సమయంలో అభ్యర్థులు, ఎవ రైనా సరే ఎన్నికల నియమావళి ఖచ్చి తంగా పాటించాలని, ఎన్నికల నిబంధ నలను ఉల్లంఘిస్తే అలాంటి వారిపై కేసులు తప్పవన్నారు. మద్యం, నగదు పేరుతో ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అభ్యర్థులు తమ నిబంధనల ప్రకారం ప్రచారం చేసుకో వడం, ఇతర వాటిలో వ్యవహరించా లని ఎన్నికల నియమావళిని తప్పకుం డా పాటించాలని, గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్ని కలు జరిగేలా చూసుకోవాలన్నా రు. ఈ సమావేశంలో ఎస్సైలు మేడా ప్రసాద్, నాగభిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అనంతరం సమస్యలు పరిష్కరిస్తాం

- భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 8(ప్రజాజ్యోతి)** భద్రాచలం ఐటీడీఏలో గిరిజ నులు అందజేసే వివిధ రకాల సమస్యలను ఎన్నికల కోడ్ అనంతరం పరిష్క రించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్ రాజు అన్నారు. సోమవారం నాడు తన ఛాంబర్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించడం జరిగిందని వివరించారు. దర్బార్ లో ఎక్కువగా గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటర్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామా లలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు దర ఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.

## ప్రశాంత ఎన్నికల కోసం సహకరించండి



**టేకులపల్లి, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి లు కోరారు. ఎన్నికల కోడ్, శాంతి భద్రతల పరి రక్షణలో భాగంగా సోమవారం సంపత్ నగర్ లో తన సిబ్బందితో కలిసి పర్య వేక్షించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వివిధ పార్టీల నాయకులు, ముఖ్య కార్యకర్తలతో డీఎస్పీ చంద్రబాను, సీఐ బత్తుల సత్యనారాయణ, బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూడాలన్నారు. గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు శాంతి భద్రత లకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు పాటిస్తూ, ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉండాలని, ప్రజలకు ఇబ్బంది కల గకుండా ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. సమస్యాత్మక అంశా లపై పోలీసులు నిఘా ఉంచారని, అందరూ బాధ్యతయుతంగా వ్యవహరించా లని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు లక్ష్మాకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**టేకులపల్లి, డిసెంబర్ 8, ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వయో వృద్ధులు, వికలాంగులు అభివృద్ధి అధికారి లేనినా, జిల్లా విద్యా శాఖ అధికారి నాగలక్ష్మి ల చేతుల మీదుగా సోమ వారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న దివ్యాంగ ఉపాధ్యా యుడు బాణోత్ లక్ష్మాకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. అనంతరం బాణోత్ లక్ష్మా మాట్లాడుతూ జిల్లా స్థాయిలో రెండవసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కలెక్టర్ కార్యాలయంలో అందుకోవడం ఎంతో గర్వకారణం ఉందని, ఇంత పెద్ద ఎత్తున సన్మానించి సత్కరించిన జిల్లా అధికారులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. రెండ వసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మరింత బాధ్యత పెంచిందాని ఇంకా ఎంతో ఉత్సాహంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భవిత కోర్డినేటర్ అధికారి సైదులు, మెప్మా జిల్లా అధికారి, వికలాంగ ఉద్యోగ ఉపాధ్యాయులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కన్స్యూమర్ కోర్టులో విజయం సాధించిన మహిళ

- హిందూజా ఫైనాన్స్ పై కేసు గెలిచిన బి.శ్రీదేవి
- మధ్యతరగతి మహిళా సాధించిన అరుదైన విజయం



**కొత్తగూడెం, డిసెంబర్ 8(ప్రజా జ్యోతి):** చుంచుపల్లి మండలం వెంకటే శ్వర కాలనీ నివాసి అయిన బాదావత్ శ్రీదేవి భర్త లక్ష్మణ్, 2019 వ సంవత్స రంలో కుటుంబ అవసరాల నిమిత్తం హిందూజా ఫైనాన్స్ ఆధ్వర్యంలో అశోక్ లేలాండ్ దోస్త్ బండి కొనుగోలు చేశారు. ఆరు లక్షల 30 వేల రూపా యలు ఫైనాన్స్ రూపంలో చెల్లించా లని కంపెనీ వారితో ఒప్పందం కుదు ర్చుకున్నారు. 36 నెలలకు గాను 21 నెలలు కంపెనీ వారి ఖాతాలో జమ చేసినా, రెండు నెలల ఆలస్యానికి వ్యవధి ఉన్నా కూడా పూర్తి నెలల సంబంధించిన డబ్బును చెల్లించాలని హిందూజా ఫైనాన్స్ అధికారులు శ్రీదేవి పై ఒత్తిడి చేసి నోటు రాయించు కోవటానికి ప్రయత్నించగా, అందుకు ఆమె తిరస్కరించి, నాకు సమయం ఉన్నా కూడా మీరు సమయం ఇవ్వ కుండా నాపై ఒత్తిడి తెస్తూ మానసి కంగా నన్ను వేధిస్తూ ఉండటం ఇది సరైన చర్య కాదని ఫైనాన్సు ఉద్యోగు లను కోరింది. మహిళా అని చూడ కుండా భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేసినందున, తాను కన్స్యూ మర్ కోర్టులో కేసు వేయటానికి నిర్ణయించుకుని ఒంటరి పోరాటం చేసి ఫైనాన్స్ అధికారులపై 2023లో కన్స్యూమర్ కోర్టు ఖమ్మంలో కేసు నమోదు చేయించారు శ్రీదేవి. కేసు వేసినంత మాత్రాన నీకు ఒరిగేదేమీ లేదని కేసు విత్ డ్రా చేసుకోవాలని సంబంధిత కంపెనీ అధికారులు మహి ళని చులకనగా చూసి, హేళన చేసి నీ ఇష్టం వచ్చింది చేసుకోపో అని భయ భ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేశారు. ఎంతకీ తలవగ్గని మహిళ నాకు అన్యాయం జరిగిందని నిర్ధారిం చుకొని, ఖచ్చితంగా కన్స్యూమర్ కోర్టులో వేసిన కేసును వాపస్ తీసుకో నని నిర్ణయించుకొని, రెండు సంవత్స రాల పోరాటాన్ని కొనసాగించింది. పూర్తిగా డబ్బును జమ చేసి తన యొక్క క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వా తనే మీ బండి తీసుకోవాలని హుకుం జారీ చేశారు, ఫైనాన్స్ కు సంబంధించి నటువంటి ఉద్యోగులు. తను కట్టాల్సిన డబ్బు కేవలం రెండు లక్షల 17,000 మాత్రమే చెల్లించాల్సి ఉండగా, అద నంగా మరో లక్ష 40 వేల రూపాయ లని జత చేసి ఆమెపై 3,40,000 పై కట్టాలని నోటీస్ జారీ చేసి, భయపెట్టే ప్రయత్నం చేశారు హిందూజా ఫైనాన్స్ ఉద్యోగులు. కోర్టులో కేసును నమోదు చేసి ఫైనాన్స్ కంపెనీ పై విజయం సాధించి పలువురికి ఆదర్శంగా నిలి చింది ఒక గిరిజన మహిళ. నారీలోకం గర్వించే విధంగా మహిళ అనే చుల కన భావం చూసేటువంటి ఫైనాన్స్ ఉద్యోగులకు చెంపపెట్టిన సమాధానం ఇచ్చారు. అది కాక ఇప్పటిదాకా ఆమె కట్టవలసిన బాకీ కంటే తక్కువ కట్టిం చుకుని కంపెన్సేషన్ కింద ఆమెకు నష్టపరిహారం కూడా వచ్చింది. అలాగే ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా గోడం చార్జీలు, చెక్ బౌన్స్ లాంటివి లేకుండా సిబిల్ రెక్టిపై అయ్యే విధంగా పూర్తి బాధ్యతతో కంపెనీ ఎన్ఓసి తోపాటు ఆమె బండిని మర్యాదపూర్వ కంగా అప్పచెప్పింది విధంగా కోర్టు ద్వారా మహిళకు న్యాయం జరిగింది. కాబట్టి ఒక సాధారణ మహిళ ఇంతటి విజయం సాధించడం ఎంతో అద్భుత మని చెప్పాలి. గత నెల హిందుజ ఫైనాన్స్ బండితోపాటు, నగదును కూడా శ్రీదేవికి అందించడం నారీ లోకం, గర్వించదగిన విషయం. మహి ళలు ఎప్పుడూ వెనకడుగు వేయరాదని మహిళా ఎక్కడ తక్కువ కాదని, నిరూ పించింది భదావత్ శ్రీదేవి. ప్రజలు స్థానికులు ఉద్యోగులు పాఠకులు పలు వురు ప్రశంసలతో ముంచేత్తు న్నారు. ఈ సాధారణ గృహిణి నీ మహిళ లను ఇలా భయభ్రాంతులకు గురిచేసిన, గురికావద్దనే మొక్కవోని ధైర్యంతో అలసట లేని పోరాటంతో, ముందుకు వెళితే కచ్చితంగా విజయం సాధించవచ్చు అని నిరూ పించింది.

## ఇల్లందు విద్యుత్ శాఖలో అరుదైన ఘనత

- ఏడీ కోటేశ్వరరావు నేరుగా డివిజనల్ ఇంజనీర్గా పదోన్నతి



**ఇల్లందు, డిసెంబర్ 8, ప్రజాజ్యోతి:** ఇల్లందు విద్యుత్ డివిజన్లో గత మూడేళ్లుగా అసి స్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీ)గా విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి మన్ననలు పొందిన ఏడీ కోటేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. కోటేశ్వరరావు ఏడీ స్థాయి నుంచి నేరుగా డివిజనల్ ఇంజనీర్ (డీఈ)గా పదోన్నతి పొందడం విశేషం. ఈ పదోన్న తితో ఆయన మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. సాధారణంగా అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ స్థాయి నుంచి డివిజనల్ ఇంజనీర్గా నేరుగా పదోన్నతి లభించడం తెలంగాణ విద్యుత్ శాఖలో చాలా అరుదని, కోటేశ్వర రావు అద్భుత పనితీరు, సమస్యల పరిష్కార ఔత్సాహికత, సిబ్బందితో సమన్వయం కారణంగా ఈ అవకాశం దక్కిందని సహోద్యోగులు కొనియాడారు. ఈ సంద ర్భంగా సోమవారం కోటేశ్వరరావు బదిలీపై వెళ్తున్నందున ఇల్లందు విద్యుత్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ కోటేశ్వరరావును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మహేందర్ మాట్లాడుతూ కోటేశ్వరరావు పనితీరు అందరికీ ఆదర్శమని, ఆయన పదోన్నతి ఇల్లందు డివిజన్కే కాకుండా మొత్తం విద్యుత్ శాఖకు గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిధంగా కోటేశ్వరరావు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కె. రామారావు ఇల్లందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్గా బాధ్యతలు చేపట్టారు. నూతన ఏడీకి అధికారులు, సిబ్బంది హార్దిక స్వాగతం పలికారు. ఇల్లందు ప్రాంత విద్యుత్ సరఫరా కొత్త నాయకత్వంలోనూ సజావుగా సాగాలని సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.